నిరుపయోగంగా ప్రభుత్వ భవనాలు

- పట్టించుకోని ప్రభుత్వం
- ప్రజా ధనం వృథా

కామవరపుకోట: మండలంలో కోట్ల రూపాయల ప్రజాధనంతో పలు ప్రభుత్వ కార్యాలయాల కోసం నిర్మించిన ప్రభుత్వ భవనాలు నిరుపయోగంగా ఉండటం వలన అవి శిథిలావస్థకు చేరుకుంటు న్నాయి. ప్రజల అవసరాల కోసం నిర్మించిన భవ నాలు వృథాగా ఉండటంతో పలువురు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే పలు ప్రభుత్వ భవనాలు శిథిలావస్థకు చేరగా, వాటి స్థానంలో కొత్తవి నిర్మిం చాలని, నిర్మాణంలో ఉండి వివిధ కారణాలతో నిలి చిపోయిన వాటిని పూర్తి చేసి ఉపయోగంలోకి తీసు కురావాలని పలువురు కోరుతున్నారు. గత వైఎస్సా ర్‌సీపీ ప్రభుత్వ హయాంలో రైతు సంక్షేమమే లక్ష్యం గా రైతులకు మేలు చేసే విధంగా మండలంలో పలు రైతు భరోసా కేంద్రాలను నిర్మించి రైతులకు సేవలందించారు. స్థానిక కొత్తూరు ఎంపీడీవో కా ర్యాలయ ఆవరణలో 24 లక్షల రూపాయలతో రైతు భరోసా కేంద్రాన్ని, స్థానిక తహసీల్దార్ కార్యా లయ ఆవరణలో 24 లక్షల రూపాయలతో మరో రైతుభ రోసా కేంద్రాన్ని నిర్మించారు. వాటి నిర్మాణం చివరి దశలో ఉండటంతో ఇప్పుడున్న ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని పట్టించుకోకుండా వాటి నిర్మాణ పను లను పూర్తి చేయకుండా గాలికి వదిలేయడంతో నిరుపయోగంగా ఉన్నాయి. పాతూరులో తహసీల్దా ర్ కార్యాలయ ఆవరణలో 2013లో రూ. 25 లక్ష లతో మండల సమాఖ్య కార్యాలయం కోసం భవ నాన్ని నిర్మించారు. చివరి దశలో ఆగిపోవడంతో దీనికి విద్యుత్ సదుపాయం లేకపోవడం, తలుపు లు, కిటికీలు అమర్చకపోవడం వంటి కారణాలతో ఆ భవనం పాడైపోయినట్లు దర్శనమిస్తుంది. అప్ప టి నుంచి దాని నిర్మాణ పనులను పూర్తి చేయక పోవడంతో పట్టించుకునే వారు లేక భవనం నిరుప యోగంగా ఉంది. భవనాన్ని పూర్తి చేసి వినియోగిం చుకోకుండా సుమారు 10 ఏళ్ల నుంచి మండల వెలుగు కార్యాలయాన్ని అద్దె భవనంలోనే నిర్వహి స్తూ ప్రభుత్వ ధనాన్ని వృథా చేయటం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో మహిళలకు, సమావేశాలకు 2019లో రూ.13 లక్షల నిధులు కేటాయించి గ్రామ సమైఖ్య సమావేశ భవనాన్ని నిర్మించారు. వీటికి తలుపులు కిటికీలు లేకపోవడం రాత్రి సమయంలో అసాంఘి క కార్యక్రమాలకు నిలయాలుగా మారాయని అసం పూర్ణంగా ఉన్న భవనాలను పూర్తి చేసి ఉప యోగం లోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.



తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నిరుపయోగంగా ఉన్న మండల సమైక్య భవనం



నిరుపయోగంగా ఉన్న గ్రామ సమాఖ్య భవనం



తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నిరుపయోగంగా ఉన్న రైతు భరోసా కేంద్రం

రైతులకు మేలు చేయాలి



మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతులకు మేలు చేసేందుకు వారికి అందుబా టులో సేవలు అందించేందుకు రైతు భరోసా కేంద్రాలను నిర్మించారు. వాటిని ఇప్పుడున్న ప్రభుత్వం వినియోగంలోకి తీసుకు రాకుండా నిర్లక్ష్యం చేస్తుంది. వెంటనే ప్రభుత్వం స్పం దించి నిరుపయోగంగా ఉన్న రైతు భరోసా కేంద్రాలను వినియోగంలోకి తీసుకొచ్చి రైతులకు మేలు చేయాలి.

– కడిమి రమేష్, జెడ్పీటీసీ, కామవరపుకోట

భవనాలను వినియోగంలోకి తీసుకురావాలి



లక్షలాది రూపాయలు వెచ్చించి ప్రభుత్వ కార్యాలయాల కోసం ప్రజలకు సేవలు అందించేందుకు నిర్మించిన భవనాలు నిరుపయోగం ఉన్నాయి. వాటిని పక్కన పెట్టి ప్రజా ధనాన్ని వృథా చేస్తూ అద్దె భవనాల్లో కార్యాలయాలు నిర్వహిస్తున్నారు. అధికారులు స్పం దించి నిరుపయోగంగా ఉన్న భవనాలను వినియోగంలోకి తీసుకురావాలి.

– సాయిన కనకరాజు, సొసైటీ మాజీ చైర్మన్, కామవరపుకోట

ఆస్తి తగాదాలతో ఇద్దరికి గాయాలు

కామవరపుకోట: ఆస్తి తగాదాల నేపథ్యంలో ఇద్దరికి తీవ్ర గాయాలైన ఘటన మండలంలో అంకాలం పాడు గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలో అంకాలం పాడు గ్రామానికి చెందిన బలుసు సీతకు ఆమె మొదటి భర్త కుమారుడైన గారపాటి హరిబాబుకు ఆస్తి విషయంలో గత కొంతకాలం నుంచి గొడవ జరుగుతుంది. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం గ్రామంలో వారిద్దరి మధ్య ఘర్షణతో మొదలై ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. తీవ్ర గాయాలైన వీరిని చికిత్స నిమిత్తం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తర లించినట్లు తెలిపారు. ఈ ఘటనపై తడికలపూడి ఎస్సై చెన్నారావు గ్రామంలో వివరాలు సేకరించి దర్యాప్తు చేస్తున్నారు.

రేపటి నుంచి ఆక్యుప్రెజర్ వైద్య సేవలు

ద్వారకాతిరుమల: స్థానిక గుడి సెంటర్‌లోని ద్వారకా రెడిడెన్సీలో ఈ నెల 19 నుంచి 24 వరకు ఆక్యుప్రెజర్ ఉచిత చికిత్సా శిబిరాన్ని నిర్వహించను న్నట్టు రెసిడెన్సీ యజమాని వంటిపల్లి ప్రసాద్ తెలి పారు. ఆరు రోజుల పాటు అందించే ఈ చికిత్స నిమిత్తం రోగులు రిజిస్ట్రేషన్ ఫీజుగా కేవలం రూ.200 చెల్లిస్తే సరిపోతుందన్నారు. ఈ శిబిరంలో ఊబకాయం, రక్తపోటు, మధుమేహం, అజీర్ణం, గ్యాస్ట్రిక్, సయాటికా, మూత్ర పిండాల వ్యాధి, పక్ష వాతం, శ్వాసకోస తదితర వ్యాధులకు ఆక్యూప్రెజ ర్ థెరపిస్టులు డాక్టర్ తాన్‌రాజ్ చౌదరి, రేవంత్ చౌద రి చికిత్స అందిస్తారని తెలిపారు. ప్రతి రోజూ ఉద యం ఎనిమిది నుంచి మధ్యాహ్నం 12 గంటల వర కు, అలాగే సాయంత్రం నాలుగు నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు ఈ వైద్య సేవలు అందు తాయన్నారు. ఒక్కొక్కరికీ 20 నుంచి 30 నిమిషాల పాటు చికిత్స చేస్తారని, రోగులు ఈ ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

క్లుప్తంగా

రజత వస్త్రానికి వెండి సమర్పణ



నూకాలమ్మకు వెండిని సమర్పిస్తున్న భక్తులు

జంగారెడ్డిగూడెం: నూకాలమ్మ అమ్మవారి ఆల యంలో శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కల్యాణ వేదిక వద్ద ఉత్సవ మూర్తికి పంచామృతాభిషే కాలతో, మూల విరాట్‌కు ఏకాదశ హారతి, నీరాజన మంత్ర పుష్పం, చతుర్వేద స్వస్తి తది తర పూజలు నిర్వహించారు. మున్సిపల్ కమి షనర్ కె.వెంకటరమణ అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ మాట్లాడుతూ స్థానిక దెయ్యాల తలుపులు తన మనుమరాలు హిమజ పెళ్లికి సంబంధించిన పార్లు దండాల మొక్కును శుక్రవారం ఆలయంలో నిర్వహిం చిందన్నారు. శ్రీనూకాలమ్మ అమ్మవారి వెండి చీర తయారీకి రావిపాటి రామకృష్ణ, యశోదా రాణి దంపతులు 10 తులాల వెండి అందజే సినట్లు తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు, శ్రీనూకాంబిక సేవా బృందం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

శ్రీవారి క్షేత్రానికి పోటెత్తిన భక్తులు



క్షేత్రానికి పాదయాత్రగా వస్తున్న భక్తులు

ద్వారకాతిరుమల: శ్రీవారి దివ్య క్షేత్రానికి పాదయాత్ర భక్తులు శుక్రవారం పోటెత్తారు. దీంతో ఆలయ పరిసరాలు సందడిగా మారాయి. రాజమండ్రి, నిడదవోలు, భీమ వరం, తణుకు, తాడేపల్లిగూడెం పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు దూబచర్ల–రా ళ్లకుంట మీదుగా క్షేత్రానికి చేరుకున్నారు. అలాగే విజయవాడ, ఉయ్యూరు, ఏలూరు ప్రాంతాలకు చెందిన వారు భీమడోలు మీదుగా అదే విధంగా ఖమ్మం, అశ్వారావు పేట, జంగారెడ్డిగూడెం ప్రాంతాలకు చెందిన భక్తులు కామవరపుకోట మీదుగా సాయం త్రం క్షేత్రానికి విచ్చేశారు. వేలాదిగా తరలివ చ్చిన పాదయాత్ర భక్తులకు దేవస్థానం అధి కారులు నిత్యాన్నదాన భవనంలో ఉచిత అన్న ప్రసాదాన్ని, స్వామి వారి దర్శనం టికె ట్లను అందించారు. వారు తూర్పు రాజగో పుర ప్రాంతంలోని అనివేటి మండపాల్లో, డార్మెటరీల్లో విశ్రాంతి పొందారు. శనివారం ఉదయం శ్రీవారు, అమ్మవార్లను దర్శించుకో నున్నారు.

థియేటర్ యాజమాన్యంతో ప్రేక్షకుల వాగ్వాదం



థియేటర్ యాజమాన్యంతో మాట్లాడుతున్న పోలీసులు, రెవెన్యూ సిబ్బంది

జంగారెడ్డిగూడెం: పట్టణంలోని ఓ సినిమా థి యేటర్ వద్ద శుక్రవారం ప్రేక్షకులు, యాజ మాన్యం మధ్య గొడవ చోటు చేసుకుంది. దీని కి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలో ఓ సినిమా థియేటర్ వద్ద టిక్కెట్ కోసం థియేటర్ లోపలికి కొంతమంది యువ కులు రావడంతో థియేటర్ యాజమాన్యం అడ్డుకుంది. ఈ క్రమంలో జరిగిన వాదులా టలో థియేటర్ యాజమాన్యం యువకులపై దాడి చేసింది. అలాగే అనుచిత వ్యాఖ్యలు చేయడంతో గొడవ పెద్దదైంది. దీంతో సమా చారం అందుకున్న పోలీసు, రెవెన్యూ అధికా రులు థియేటర్ వద్దకు చేరుకున్నారు. ఘట నపై, హాలులోని సౌకర్యాలపై ప్రేక్షకులను అడిగి తెలుసుకున్నారు. సినిమా టిక్కె ట్లు కౌం టర్ వద్ద అరకొరగా ఇస్తూ, బ్లాక్‌లో అమ్ముతు న్నారని ప్రేక్షకులు ఆరోపించారు. దీనిపై అధి కారులు స్పందిస్తూ నిబంధనల మేరకు టిక్కెట్లు విక్రయించాలన్నారు. ప్రేక్షకు ల వాహ నాలు రోడ్డుపై నిలిపివేస్తున్నారని, ట్రా ఫిక్‌కు అంతరాయం ఏర్పడుతుందని, పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలని థియేటర్ యాజమాన్యానికి సూచించారు.

గిరిజనులకు న్యాయం జరిగేదెప్పుడో

ఏలూరు (ఆర్ఆర్‌పేట): జిల్లాలో గిరిజను లకు న్యాయం జరిగే పరిస్థితి కనిపించడం లేదని ఎస్టీ బంజారా సుగాలి లంబాడి సం క్షేమ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యద ర్శులు జి.కృష్ణా నాయక్, డి.రాజబాబు నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో గిరిజన లంబాడి తండాల్లో నెల కొన్న సమస్యలపై వినతి పత్రం ఇచ్చేందుకు గురువారం ఏలూరులోని డీపీఓ కార్యాల యానికి వెళ్లామని తెలిపారు. ఉదయం నుం చి సాయంత్రం ఐదు గంటల వరకు నిరీక్షిం చినా కార్యాలయం లోపల నుంచి తమకు పి లుపు రాలేదని, గత్యంతరం లేక వెళ్లిపో యామని వివరించారు.

అ'పూర్వ' సమ్మేళనం



పోలవరం రూరల్: పాతపట్టిసీమ జెడ్పీ హైస్కూల్ పూర్వ విద్యార్థులు



కామవరపుకోట: 2003–2004 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు



లింగపాలెం: భోగోలు హైస్కూల్‌లో పూర్వ విద్యార్థులు



ద్వారకాతిరుమల: శ్రీవారి దేవస్థానం హైస్కూల్‌లో కలిసిన పూర్వ విద్యార్థులు

పోలవరం రూరల్: పోలవరం మండలం పాత పట్టిసీమ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో 2004–2005 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వ హించారు. 20 సంవత్సరాల తరువాత కలుసు కున్న విద్యార్థినీ విద్యార్థులు వారి యోగ క్షేమా లను తెలుసుకున్నారు. అప్పట్లో విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులను పిలిచి శాలువాలు కప్పి సన్మానించారు. వారి ఆశీర్వాదాలను కూడా విద్యార్థులు తీసుకున్నారు. ఎంఈవో సత్యనా రాయణ, ఉపాధ్యాయులు రాఘవన్, స్వర్ణలత, రమాదేవి, భాష, మాధవరావు, విజయలక్ష్మిలకు జ్ఞాపికలను అందజేశారు. విద్యార్థులు పలు వృ త్తుల్లో స్థిరపడటం అభినందనీయమని ఉపాధ్యా యులు కొనియాడారు. పాఠశాలకు అవసరమైన ప్రింటర్‌ను విద్యార్థులు అందజేశారు.

కామవరపుకోటలో

కామవరపుకోట: మండలంలో తడికలపూడి జి ల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003–2004 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థు లు ఆత్మీయ సమ్మేళనం వైభవంగా నిర్వహించా రు. పూర్వ విద్యార్థులు కలుసుకుని ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకుని ఆనాటి జ్ఞాపకా లను గుర్తు చేసుకున్నారు. చదివిన బడి పరిసరా లను చూసి భావోద్వేగానికి లోనయ్యారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆ నాటి గురువులైన శ్రీరామ్‌కుమార్, ఉషారాణి, జానకి, సుజాతలను ఘనంగా సన్మానించి సత్క రించారు. నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ చదువుతో ఈ రోజు పలు స్థాయిల్లో ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం ఈ విధం గానే కలుసుకొని గురువులను సన్మానించడంతో పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

దేవస్థానం హైస్కూల్‌లో...

ద్వారకాతిరుమల: స్థానిక శ్రీవారి దేవస్థానం సం స్కృతోన్నత పాఠశాలలో రెండు దశాబ్దాల క్రితం చదువుకున్న పూర్వ విద్యార్థులు శుక్రవారం అపూ ర్వ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 1998–1999 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న వారు ఆట, పాటలతో సరదాగా గడిపారు. ఆ నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఒకరినొక రు ఆప్యాయంగా పలకరించుకున్నారు. చదువులు పూర్తైన తరువాత ఎవరెవరు ఏఏ రంగాల్లో స్థిర పడ్డారు అనే విషయాలను తెలుసుకున్నారు. ఇదిలా ఉంటే చెన్నైలో స్థిర పడి వెబ్ డిజైనింగ్ కంపెనీని సొంతంగా నిర్వహిస్తూ దాదాపు 60 మందికి ఉపా ధినిస్తున్న ద్వారకాతిరుమలకు చెందిన బండారు అప్పన్నను పలువురు అభినందించారు. ఈ సంద ర్భంగా అప్పన్న మాట్లాడుతూ తాను 2012లో వెబ్ డిజైనింగ్ కంపెనీని నెలకొల్పినట్టు చెప్పారు. తాను చదువుకున్న పాఠశాలలో ఆరు నుంచి పదో తరగతి చదివే విద్యార్థులకు ఇకపై వెబ్ డిజైనింగ్‌పై అవ గాహనా తరగతులను నిర్వహిస్తానన్నారు. ఇది వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రతి మూడు, నాలుగు నెలలకోసారి ఈ తర గతులు నిర్వహించి, ప్రతిభ కనబరచిన పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఆఖరిలో బహుమ తులు అందిస్తానన్నారు. అప్పన్నను పాఠశాల హెచ్ ఎం శేషుకుమార్ అభినందించారు.

లింగపాలెంలో

లింగపాలెం: మండలంలోని బోగోలు హైస్కూల్ నందు 2004–2005లో చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం శుక్రవారం అట్టహా సంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుదూర ప్రాంతాల నుంచి పూర్వ విద్యార్థులు హాజరై తాము చదివిన పాఠశాల పరిసరాలు తిరిగి జ్ఞాపకాలు పం చుకుని పరవశించిపోయారు. పదవీ విరమణ పొం దిన ఉపాధ్యాయులు ప్రస్తుత ఉపాధ్యాయులు ఒకే చోట హాజరవడంతో పాఠశాలలో సందడి వాతావ రణం నెలకొంది. పదవీ విరమణ పొందిన పాఠ శాల ప్రధానోపాధ్యాయులు కమలాబాయి, ఉపా ధ్యాయులు మాట్లాడుతూ తాము విద్యాబుద్ధులు నేర్పిన విద్యార్థులు ఈ రోజు ఆత్మీయ సమ్మేళన కా ర్యక్రమం నిర్వహించడం ఎంతో ఆనందదాయకమ న్నారు. పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులు కమలాబాయి సువర్ణరాజు, ఝాన్సీ లక్ష్మీబాయి, ప్రసాద్ ప్రస్తుత ఉపాధ్యాయులు రామ్మోహన్‌రావు, రామచంద్రరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదర్శమూర్తి జ్యోతి బసు

జంగారెడ్డిగూడెం: సుదీర్ఘంగా కమ్యూనిస్టు ఉద్య మాల్లో పాల్గొని నిరంతరం ప్రజా సమస్యల పరి ష్కారానికి పోరాటాలు చేసిన వ్యక్తి జ్యోతిబసు అని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి, వై.నాగేంద్ర అన్నారు. జంగారెడ్డిగూడెం సీపీఎం కార్యాలయం లో శుక్రవారం జ్యోతిబసు 16వ వర్ధంతి నిర్వహిం చారు. మండల కార్యదర్శి ఎం.జీవరత్నం అధ్య క్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో రవి మాట్లా డుతూ కమ్యూనిస్టు ఉద్యమ నేత, ఆదర్శమూర్తి పశ్చి మ బెంగాల్ భారత కమ్యూనిస్టు పార్టీ (మార్కిస్ట్) ముఖ్యమంత్రి జ్యోతి బసు ప్రపంచ మానవాళికి ఆదర్శమని కొనియాడారు. అందరికీ విద్యా వైద్యం భూమి ఉపాధి ఉండాలని నిరంతరం ప్రజల పక్షాన పోరాటాలు చేసిన ఉద్యమకారుడు జ్యోతి బసు అని పేర్కొన్నారు. ప్రజా నేత ఆయన ఆశయాలు, ఆదర్శాలను నిరంతరం స్మరిస్తూ ప్రజల పక్షాన వారి సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహించడమే ఆయనకు నిజమైన ఘన నివాళి అర్పించడం అని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులు పి.రామకృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు తామ ముత్యాలమ్మ, ఎం.సు ధారాణి, వై.నాగేంద్రం, బి.నాని, కె.రెడ్డి, బి.వెంకటే శ్వరరావు, కే.సుబ్బారావు పాల్గొన్నారు.



జ్యోతిబసు చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

సారాతో వ్యక్తి అరెస్టు



పట్టుబడిన నిందితుడితో ఎక్సైజ్ సిబ్బంది



సారాతో పట్టుబడిన నిందితుడితో ఎక్సైజ్ పోలీసులు

కొయ్యలగూడెం: సారాను తరలిస్తుండగా వ్యక్తిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎక్సై జ్ ఇన్‌స్పెక్టర్ కె.వీరబ్రహ్మం పేర్కొన్నారు. శుక్ర వారం ఉదయం బుట్టాయగూడెం మండలం ముద్ద ప్పగూడెం నుంచి కొయ్యలగూడెం మండలం మం గపతిదేవి పేట మీదుగా మోపెడ్ వాహనంపై గుమ్మడి రమణ అనే వ్యక్తి ఇరవై లీటర్ల సారాను తర లిస్తున్నాడన్నారు. ఈ నేపథ్యంలో మంగపతిదే విపేట గ్రామంలో సోదాలు నిర్వహిస్తుండగా నింది తుడు సారాతో సహా పట్టుపడ్డాడని తెలిపారు. ఎక్సై జ్ శాఖ సబ్ ఇన్‌స్పెక్టర్ జి.సునీల్ కుమార్, సిబ్బం ది పాల్గొన్నారు.

సారా పట్టి వేత

జంగారెడ్డిగూడెం: ఎక్సైజ్ పోలీసులు శుక్రవారం సర్కిల్ పరిధిలో దాడులు నిర్వహించారు. దేవులప ల్లి గ్రామంలో నిర్వహించిన దాడుల్లో ఒక వ్యక్తిని అరెస్టు చేసి అతడి వద్ద నుంచి 10 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సీఐ కె.శ్రీనుబాబు, ఎస్సై ఎస్ఎన్ఎస్ సుబ్రహ్మణ్యం, సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యంపై అశ్రద్ధ వద్దు

ఏలూరు టౌన్: వాతావరణంలో మార్పుల నేపథ్యం లో దగ్గు, జలుబు, ఆయాసం వంటి అనారోగ్య సమస్యలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించా లని, అశ్రద్ద వహిస్తే ప్రాణాంతక బ్రాంకై టీస్, నియోనియా వ్యాధుల బారిన పడే అవకాశం ఉం దని ఏలూరు తాపీమేస్త్రీ కాలనీ అర్బన్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ సాయి నిఖిత అన్నారు. ఏలూరు టైటస్ నగర్ ప్రాంతంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. అనారోగ్య సమ స్యలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు. యూపీహెచ్‌సీలో 63 రకాల ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తామని, శీతాకాలంలో చలి గాలులు వీస్తోన్న పరిస్థితుల్లో జాగ్రత్తలు తీసుకో వాలని అన్నారు. మలేరియా విభాగం అధికారి జె.గోవిందరావు మాట్లాడుతూ దోమలు వృద్ధి చెం దకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల న్నారు. నీటిని నిల్వ ఉంచటంతో దోమలు వృద్ధి చెందుతాయని, మలేరియా, డెంగీ కారక దోమలు వ్యాప్తితో ప్రాణాంతక వ్యాధుల బారిన పడే పరి స్థితులు ఏర్పడతామని వివరించారు.

ఆ డ్రైవర్లకు వేతనాలు చెల్లించాలి

ఏలూరు (టూటౌన్): ఏలూరు నగర పాలక సం స్థ ప్రజారోగ్య శాఖ, ఇంజినీరింగ్ శాఖలో పని చేస్తూ హెవీ వెహికల్ డ్రైవర్లుగా పదోన్నతి పొం దిన వారికి పదోన్నతి వేతనాలు చెల్లించాలని ఏఐ టీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు బండి వెంకటేశ్వర రావు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఏఐటీ యూసీ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. 2022 మార్చి 30న నగరపాలక సంస్థ ప్రజారోగ్య శాఖలో పని చేస్తున్న 8 మంది, ఇంజినీరింగ్ శాఖలో పని చేస్తున్న ఒకరికి హెవీ వెహికల్స్ డ్రైవర్లుగా పదోన్నతి ఇచ్చిందన్నారు. నాటి నుంచి డ్రైవర్ల స్కేల్ ప్రకారం వేతనాలు చెల్లించకుండా, వర్క ర్లకు చెల్లించే విధంగా వేతనాలే చెల్లిస్తోందని ఆవే దన వ్యక్తం చేశారు. వార్షిక, అడాక్ ఇంక్రిమెంట్లు ఇవ్వకుండా 9 మంది డ్రైవర్లకు జీతభత్యాలలో లక్షలాది రూపాయలు నష్టం కలిగించారని తెలి పారు. సమస్యను నగరపాలక సంస్థ మేయర్, కమిషనర్, అదనపు కమిషనర్లకు పలుమార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రైవర్ల సమస్య పరిష్కారం కానిపక్షంలో ఫిబ్రవరి మొదటి వారం నుంచి ప్రత్యక్ష ఆందోళ నలు చేపడుతామని హెచ్చరించారు. ది జోనల్ మున్సిపల్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి ఎ.అప్పలరాజు మాట్లాడుతూ నగరపాలక సంస్థ మేనేజ్మెంట్ వెం టనే స్పందించి పదోన్నతి పొందిన డ్రైవర్లకు వేత నం, వార్షిక, అడాక్ ఇంక్రిమెంట్లు తక్షణం చెల్లిం చాలని డిమాండ్ చేశారు. సమావేశంలో తాడేపల్లి శేఖర్, అంతర్వేది శేఖర్, ఏబీ ఆంథోనీ పాల్, పం తం వెంకటేశ్వరరావు, గాడి అప్పారావు, మోదుగు గోవిందు పాల్గొన్నారు.

నేడు స్వచ్ఛతా దినోత్సవం

టి.నరసాపురం: నేడు స్వచ్ఛతా దినోత్సవం నిర్వహి స్తున్నట్లు ఎంపీడీఓ జి.మణికుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వచ్ఛతా దినోత్సవం కార్య క్రమంలో భాగంగా శనివారం పారిశుద్ధ్యంపై ప్రతిజ్ఞ, మానవహారం నిర్వహిస్తున్నట్లు ఆమె తెలి పారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాల వద్ద పొదలు తొలగించి మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు చేయనున్నట్లు ఆమె తెలిపారు.

కత్తెర పురుగు నివారణకు చర్యలు



రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారులు

కొయ్యలగూడెం: పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని శుక్రవారం పొంగుటూరు, అచ్యుతాపురం గ్రామాల్లో నిర్వహించారు. మండల వ్యవసాయ శాఖ అధికారి చెన్నకేశవులు ఆధ్వర్యంలో వ్యవసాయశాఖ సిబ్బంది పాల్గొని మొక్కజొన్న రైతు లకు సూచనలు సలహాలు అందజేశారు. ప్రధానంగా మొక్క జొన్న పంటలో కత్తెర పురుగు ఉధృతిని గుర్తించామని వాటి నివారణకు తీసుకోవలసిన సస్యరక్షణ చర్యలు రైతులకు వివరించారు. మొక్కజొన్నపై కత్తెర పురుగు గుడ్లను గుర్తించిన వెంటనే వేప నూనె ఎకరాకు ఆరు వందల మిల్లీ లీటర్లు లేదా ఐదు శాతం వేప గింజల కషాయం పిచికారీ చేసుకోవాలని సూచించారు. ఒకవేళ పురుగు ఉధృతి అప్పటికే ఎక్కువగా ఉంటే ఇమామ్యాక్టిన్ బెంజోయేట్ ఐదు ఎస్జీ ఎనభై గ్రాములు లేదా స్పైనోసాడు నలభై ఐదు ఎస్ఎస్సీ అరవై మిల్లీ లీటర్లు ఎకరాకు మొవ్వ లోపలి ఆకులు తడిచేటట్లు బ్యాటరీ స్ప్రేయర్‌తో పిచికారీ చేసుకోవాలని సూచించారు. బాగా ఎదిగిన పురుగుల నివారణకు విషపుయారాలను పది కేజీల తవుడు, రెండు కేజీల బెల్లం బాగా కలిపి రాత్రంతా పులియబెట్టి ఆ మిశ్రమాన్ని వంద గ్రాముల థై యోడికార్బ్ మందును కలిపి ఉండలుగా చేసి సాయంత్రం సమయాల్లో మొక్క సుడుల్లో వేయాలన్నారు.